**Publication :** Vaartha **Region :** Chennai

**Date :** Sep 2, 2009

నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించే

# క్సీడ్ శిక్షా యాత్ర ప్రారంభం




చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో క్సీడ్ స్టడీసెంటర్ల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఐడిస్కవరి ఎడ్యుకేషన్ సంస్థ నిర్వాహకులు ఆశిష్ రాజ్‌పాల్

చెన్నై, సెప్టెంబర్ 7
ప్రభాతవార్త బ్యూరో

తమిళనాట విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు కల్పించడంలో భాగంగా ఐడిస్కవరి ఎడ్యుకేషన సంస్థ 'క్సీడ్ శిక్షా యాత్ర'ను ప్రారంభించింది. మూడుమాసాలపాటు ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుంది. ఈ యాత్రలో మొబైల్ క్సీడ్ బస్సు రాష్ట్రంలోని అన్ని జిల్లాలోను ప్రయాణిస్తుంది. చెన్నై మైలాపూరులో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఈ యాత్ర ప్రారంభమైందని నిర్వాహకులు ఆశిష్ రాజ్‌పాల్ చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 50 ప్రముఖ నగరాలలో ఈ బస్సు ప్రయాణిస్తుందని తెలిపారు. 'మీ పాఠశాలలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లండి' అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా 70 కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు సహా మొత్తం 3000లకు పైగా విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఐడిస్కవరీ ఎడ్యుకేషన్‌సంస్థ ఈ సందర్భంగా మైలాపూరులో క్సీడ్ లెర్నింగ్ సెంటర్, క్సీడ్ ప్రీస్కూలును కూడా ప్రారంభించింది. చిరుప్రాయంలోనే పిల్లలకు మెరుగైన విద్యాసేవలందించ దానికి వీలుగా ఢిల్లీ, హైదరాబాద్, గుర్గావ్‌లలో ప్రీస్కూళ్లను ఇప్పటికే నడుపుతున్నదని పేర్కొన్నారు.